వైఎస్ఆర్-అన్నమయ్య

వార్త

మంగళవారం 15 జూలై 2025

## నేడు తాళ్లపాక శ్రీ సిద్ధేశ్వర స్వామి, శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయాల్లో పుష్పయాగం

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

తాళ్ళపాక శ్రీ సిద్ధేశ్వర స్వామి, శ్రీ చెన్నకేశవ స్వామివారి ఆలయాల్లో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా జూలై 15న మంగళవారం పుష్పయాగ మహోత్సవం వైభవంగా జరుగనుంది. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం, అర్చన నిర్వహించనున్నారు. అనంతరం ఉదయం 9 గంటలకు స్వామి, అమ్మవార్లకు స్నపన తిరుమంజనం ఘనంగా నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పలురకాల పండ్ల రసాలతో అభిషేకం చేస్తారు. శ్రీ సిద్ధేశ్వర స్వామి, శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయాలలో సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు పుష్పయాగం వైభవంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా పలురకాల పుష్పాలతో స్వామి, అమ్మవార్లకు అభిషేకం చేస్తారు. అనంతరం స్వామి వారు, అమ్మవార్లు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. శ్రీ సిద్ధేశ్వర స్వామి, శ్రీ చెన్నకేశవ స్వామివారి ఆలయాల్లో జూలై 6 నుండి 14వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్న విషయం విదితమే. ఈ బ్రహ్మోత్సవాల్లో గానీ, నిత్య కైంకర్యాల్లో గానీ అర్చక పరిచారకుల వల్ల, అధికార అనధికారుల వల్ల, భక్తుల వల్ల తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ యాగం నిర్వహణ వల్ల సమస్తదోషాలు తొలగిపోతాయని అర్చకులు తెలిపారు.



ఆషాఢమాసం ఉత్సవం లోభాగంగా: ఈరోజు అలంకరణ ఓం శ్రీ కనక దుర్గాదేవి నమః శ్రీ కనకదుర్గాదేవి ఆలయం బద్వేల్

# బయటపడ్డ శివలింగానికి పూజలు







(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

కలియుగ దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామిని 32 వేల కీర్తనలతో ఆరాధించిన పద కవితా పితామహుడు అన్నమాచార్యుల జన్మస్థలి తాళ్లపాక గ్రామంలోని మొదటి చెరువు అభివృద్ధి పనుల్లో భాగంగా వెయ్యేళ్ల చరిత్ర కలిగిన సుమారు ఐదు అడుగుల ఎత్తు కలిగిన శివలింగం సోమవారం బయటపడింది. అదేవిధంగా పురాతనమైన ఒక రోలు వెలుగు చూసింది. దీంతో తాళ్లపాక గ్రామస్తులు తోపాటు రాజంపేట చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తండోపతండాలుగా తాళ్లపాక చెరువు వద్దకు తరలివచ్చి చరిత్ర కలిగిన శివలింగానికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఈనెల 7వ తేదీన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు, తాళ్లపాక గ్రామ మాజీ సర్పంచ్ ఉద్దండం బ్రహ్మయ్య కుమారుడు ఉద్దండం సుబ్రహ్మణ్యంలు టీటీడీ పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి తో టీటీడీ ఈవో శ్యామల రావును కలిసి తాళ్లపాక ముఖ ద్వారం నుంచి తాళ్లపాక వరకు రహదారిని విస్తరించి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి రహదారి కిరువైపులా పేరెన్నిక కలిగిన కవుల విగ్రహాలను ఏర్పాటు చేయడంతో పాటు, చెరువును సుందరీకరణ చేసి అందులో అన్నమయ్య పద కవితలు రాస్తున్నట్లుగా విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలని వినతి పత్రాన్ని అందజేసి విన్నవించారు. దీనిపై స్పందించిన ఈవో శ్యామలరావు వెంటనే టీటీడీ ఇంజనీరింగ్ అధికారులను తాళ్లపాక గ్రామానికి పంపించి రహదారి,చెరువు అభివృద్ధి పనులకు ఎస్టిమేట్లు తయారు చేసి తమకు వెంటనే అందించాలని ఆదేశించారు. దీంతో తాళ్లపాక రహదారి విస్తరణ పనులకు ఇరిగేషన్ ఎస్ ఈ ఆదేశాల మేరకు జేఈ మధుసూదన్ ప్రత్యేక సర్వే చేపట్టారు. చెరువు అభివృద్ధి పనులను టీటీడీ ఇంజనీరింగ్ అధికారులు తాళ్లపాక గ్రామస్తుడైన జవ్వాజి మోహనరావుకు అప్పగించడంతో మోహనరావు వెంటనే రెండు జెసిబి లతో చెరువు లోని కంప చెట్లను తొలగించేందుకు పనులను ప్రారంభించారు. పనులుజరుగుతున్న సమయంలో చరిత్ర కలిగిన శివలింగం వెలుగు చూసింది. దీంతో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు, ఉద్దండం సుబ్రహ్మణ్యం లతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు శివలింగాన్ని చూసేందుకు తాళ్లపాకకు తరలి వచ్చి సోమవారం ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోతుగుంట రమేష్ నాయుడు, ఉద్దండం సుబ్రమణ్యములు మీడియాతో మాట్లాడుతూ చెరువులో బయటపడిన చారిత్రాత్మక శివలింగానికి నిత్య పూజలు అందించేందుకు టీటీడీ అధికారులు సత్వరమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇన్ని రోజులుగా ఈ శివలింగం పూజలకు నోచుకోకపోవడంతో తాళ్లపాక అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అన్న చందంగా ఉందని తెలిపారు. తాళ్లపాక లోని పాటిగడ్డలో పురావస్తు శాఖ వారు చేపట్టిన త్రవ్వకాలలో కొన్ని మట్టి ఇటుకలు, మట్టి కాగులు అందులో కొన్ని నాణేలు బయటపడడంతో తాళ్లపాక గ్రామాన్ని 1991 లో అన్నమయ్య ఆరాధ్య దైవమైన శ్రీ సిద్దేశ్వర, శ్రీ చెన్నకేశవ, శ్రీ సుదర్శన చక్ర ఆలయాలను టిటిడి దత్తత తీసుకుంది. అప్పటినుంచి అన్నమయ్య జయంతి, వర్ధంతి ఉత్సవాలతో పాటు చెన్నకేశవ సిద్దేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తూ వస్తున్నారు. అయితే తాళ్లపాకలో ఇంకా చారిత్రాత్మకమైన పురాతన ఆలయాలు, శివలింగాలు, ఉన్నాయని గ్రామస్తులు చెబుతూనే ఉన్నారు. ఇప్పుడు తాళ్లపాక మొదటి చెరువులోని నేరెళ్ల గడ్డలో చరిత్ర కలిగిన శివలింగం బయట పడటంతో తాళ్లపాక వాసుల మాటలు నిజమయ్యాయి. తాళ్లపాక గ్రామంలో అన్నమయ్య నడియాన కొన్ని ప్రదేశాల్లో, అన్నమయ్య గడ్డి కోస్తున్నప్పుడు చిటికెన వేలు తెగిన చోటు, తాళ్లపాక పొలంలోని మద్ది చెట్టు వద్ద ఆనవాళ్లు ఉన్నాయని, అదేవిధంగా సిద్దేశ్వర స్వామి ఆలయ సమీపంలో గ్రామ దేవత పావురమ్మ మందిరం ఎత్తైన గోపురంతో ఉండేదని.. ప్రస్తుతం ఆ ఆలయం కూలిపోగా విగ్రహం మాత్రం ఉందని, పాఠశాల ఆవరణంలో గుడ్డెయ్య గా పిలువబడే పెనగలూరు మండలం కంబాల గుంట గ్రామానికి చెందిన సుబ్బదాసు ఆధ్యాత్మిక రచనలు చేసిన అంధుడి సమాధి ఉందని .. గ్రామ సమీపంలోని గుర్రాల గడ్డలో చారిత్రాత్మక చరిత్ర కలిగిన ఆలయ ఆనవాళ్ళతోపాటు చిన్న శివలింగం కనిపిస్తోందని, తాళ్లపాక గ్రామస్తులు చెబుతున్నారు. ఇప్పుడు శివలింగం బయల్పడిన ప్రదేశం నేరెళ్లగడ్డ పేరుతో పిలువబడేదని, ఇక్కడ ప్రతి ఏటా మొలకల పూర్ణిమ రోజున రాచపాళెం రాజులు మొలకలు విత్తే ముందు ఇక్కడ పూజలు చేసేవారని, పూర్వీకుల ద్వారా తెలిసినట్లు ఆడిటర్ ఎస్ఎస్ పంత్ చెబుతున్నారు. వీటన్నింటిపై టిటిడి వారు పరిశోధనలు చేస్తే తాళ్లపాక లో మరికొన్ని చారిత్రాత్మక విషయాలు వెలుగులోకి వస్తాయని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. తాము వినతిపత్రం అందజేసిన వెంటనే తాళ్లపాక అభివృద్ధికీ శ్రీకారం చుట్టిన తిరుమల తిరుపతి దేవస్థానంలో ఈవో శ్యామలరావుకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని పోతుగుంట రమేష్ నాయుడు వివరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, తాళ్లపాక గ్రామస్తులు జవ్వాజి మోహనరావు, అదృష్టదీపుడు, సుదర్శన్, నారాయణ, భాస్కర్, వేద పండితులు భక్తవత్సలం, తాళ్లపాక గ్రామంలోని మహిళా భక్తులు, యువతి యువకులు రాజంపేట చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు పాల్గొన్నారు.

## మామిడి రైతులకు ప్రభుత్వం అండ

ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మదనపల్లె, జులై 14 ప్రభాతవార్త :

మామిడి రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మామిడి రైతులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కిలోకు రూ.4లు సబ్సిడీ ఇచ్చి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకొన్నారన్నారు. అయితే బంగారుపాళ్యంలో మామిడి రైతులు నష్టపోయారని మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కూటమి ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమం చేపట్టారన్నారు. వైకాపా ఐదేళ్ళ పాలనలో మద్యం, ఇసుక, మైనింగ్‌లతో ప్రజలు అన్ని విధాల నష్టపోయారన్నారు. ముఖ్యంగా భూ ఆక్రమణలతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అనంతరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం బిటి కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించి విద్యార్థులు సంఖ్యను పెంచాలని సూచించారు. కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్‌బ్యాంకు ఛైర్మెన్ నాదేళ్ళ విద్యాసాగర్, పోతబోలు సుధాకర్, బాలుస్వామి, రైస్‌మిల్ శశి, సిమెంటు రమణ, జేసిబి వేణు, మధు, పులిమహాలక్ష్మి, మల్లికార్జుననాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి జాతీయ రహదారిపై మరణ మృదంగం

- మామిడికాయల కోతకు వెళ్లిన 9మంది దుర్మరణం
- కూలీ పనులకు వెళ్లి...ఇళ్లకు చేరకముందే కాటేసిన మృత్యువు
- సెట్టిగుంట, వెంకటగిరిలో విషాదఛాయలు
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సీఎం ఆదేశం
- సంఘటన స్థలానికి మంత్రి జనార్దన్ రెడ్డి
- మృతుల కుటుంబాలకు అండగా ప్రభుత్వం: మంత్రి మండిపల్లి



కట్ట ప్రాంతం పరిశీలిస్తున్న కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి



ప్రమాద వివరాలు తెలుసుకుంటున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు,

రాజంపేట, జూలై 14 ప్రభాతవార్త

తెల్లవారకముందే కూలి పనులకు వచ్చిన కూలీల బతుకులు ఛిద్రమయ్యాయి. కూలి పనులకు వచ్చిన కూలీలు ఇంటికి చేరకముందే మృత్యువు లారీ డ్రైవర్ నిర్లక్ష్యం రూపంలో ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్ టేక్ చేయపోయి అదుపుతప్పి మామిడికాయల లోడుతో వెళుతున్న లారీ బోల్తాపడంతో లారీపైనే కూర్చొని ఉన్న తొమ్మిది మంది కూలీలు దుర్మరణం చెందారు. ఈ ప్రమాదం కడప రేణిగుంట జాతీయ రహదారిపై మరణ మృదంగం సృష్టించింది. కొద్ది గంటలు అయితే వారు ఇళ్లకు చేరేవారు. ఇంతలోపే మృతి వారిని కాటేసింది. అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం రెడ్డిపల్లి చెరువు కట్ట సమీపంలో ఆదివారం అర్ధరాత్రి రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పుల్లంపేట మండలం రెడ్డిచెరువు కట్టపై మామిడి లోడుతో వెళ్తున్న లారీ బోల్తాపడి 9 మంది మృత్యువాత పడటంపై విచారం వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో 9 మంది చనిపోయారని, గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందిస్తున్నామని అధికారులు సీఎం ఆదేశించారు. రాజంపేట నుంచి రైల్వే కోడూరు మండలం సెట్టిగుంట ఎస్టీ కాలనీకి చెందిన నలుగురు కూలీలు దుర్మరణం చెందారు. మరో ఐదు మంది వెంకటగిరి చెందినవారు కూడా మామిడికాయలు కోసేందుకు వీరంతా కూలీ పనులకు వచ్చారు. రైల్వేకోడూరు సెట్టిగుంట ఎస్టీ కాలనీకి చెందిన మృతులు శుభ రత్న, గజ్జల దుర్గయ్య, గజ్జల గంగమ్మ, గజ్జల చెంచమ్మకూలీలని తెలియడంతో సీఎం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కూలీ పనులకు వెళ్లి ఇంటికి వచ్చే సమయంలో మృత్యువాత పడటం బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గాయపడిన వారికి నాణ్యమైన వైద్య చికిత్స అందించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు జిల్లా ఇంచార్జ్ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి , టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్రాజు, కూడా చైర్మన్ ముక్కా రూపానంద్ రెడ్డిలు రాజంపేట ప్రభుత్వ హాస్పిటల్ చేరుకున్నారు. క్షేత్రగాత్రుల వివరాలు తెలుసుకుని వారికి వైద్యం గురించి వైద్యులతో మాట్లాడారు. మృతుల బంధువులను పరామర్శించారు, మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. సంఘటన స్థలాన్ని పరిశీలించారు. రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ , జనసేన సమన్వయకర్తలు అధికారి కృష్ణ ఎల్లటూరు శ్రీనివాసరాజు ,బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్, రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు ఇతర నాయకులు మృతుల కుటుంబాలకు నివాళులర్పించారు. సెట్టిగుంట ఎస్టి కాలనీకి చెందిన మృతుల అంత్యక్రియల్లో కుడా చైర్మన్ ముక్కా రూపానంద్ రెడ్డి, ఎమ్మెల్యే ఆరవ శ్రీదర్, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయుడు, నియోజకవర్గ టిడిపి నేత పంతగాని నరసింహ ప్రసాద్ పాల్గొని మృతులకు నివాళులర్పించారు.

## రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం

# ముఖ్యమంత్రికి రెండు కళ్ళు

పోలవరం, రాజధాని అభివృద్ధి పరుగులు తీస్తోంది

జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి

కురబలకోట, జులై 14 ప్రభాతవార్త :

గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అదోగతి పట్టించిందని ప్రజలు కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టడంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం మంత్రి జనార్ధన్‌రెడ్డి కురబలకోట మండలంలో పర్యటించి వివిధ అభివృద్ధి పనులు, శంకుస్తాపనలు నిర్వహించారు. స్థానిక విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూపర్‌సిక్స్ పథకాలను అమలుచేస్తున్నామని పోలవరం ప్రాజెక్టు, రాజధాని అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. తల్లికివందనం పథకంతో ప్రజల్లో అనూహ్య స్పందన లభించిందన్నారు. వచ్చేనెల 15నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించనున్నట్లు పేర్కొన్నారు. మొదట ముదివేడు టోల్‌ప్లాజా వద్ద మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం కడప క్రాస్ పంచాయితీ ఒంటిళ్ళు తూర్పు హరిజనవాడ వద్ద ఆర్‌డిఎస్ రూ.30లక్షల నిదులతోఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. ముదివేడు వద్ద ఉన్న ప్రభుత్వ కస్తూరిబా గాంధీ పాఠశాల భవన నిర్మాణానికి రూ.1.60కోట్ల నిధులతో భవనాలకు భూమిపూజ నిర్వహించారు. తూర్పు హరిజనవాడలో పార్టీ నాయకులతో కలసి సుపరిపాలన, తొలిఅడుగు కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలుచేసిన సూపర్‌సిక్స్ పథకాలపై ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం దాదంవారిపల్లె పంచాయితీలో ఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధులతో నిర్మించిన రూ.10 లక్షలు సిసిరోడ్లును ప్రారంభించారు. గొళ్ళపల్లెలో రూ.21లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు, తంబళ్ళపల్లె ఇన్‌చార్జ్ దాసరపల్లె జయచంద్రారెడ్డి, కోఆర్డినేటర్ సీడ్ మల్లికార్జుననాయుడు, ట్రాన్స్‌కో ఈఈ గంగాధర్, రూరల్ డిఈ సురేంద్రనాయక్, ఏఈ శంకర్‌రెడ్డి, ఎంపిడిఓ గంగయ్య, తహశీల్దార్ దనంజనేయులు, మదనపల్లె పిఆర్‌ఈఈ చంద్రశేఖర్‌రెడ్డి, హౌసింగ్ డిఈ రమేష్‌రెడ్డి, ఏఈ వెంకటరెడ్డి, ఎంఈఓ ద్వారకనాథ్, వెలుగు కోఆర్డినేటర్ గంగాధర్, టిడిపి జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు, సివిల్‌సప్లై డైరెక్టర్ పర్వీన్‌తాజ్, రాజంపేట పార్లమెంటరీ బిసిసెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్, కామకోటి ప్రసాద్‌రావు, మండల కన్వీనర్ వైజి.సురేంద్ర, మాజీ ఎంపిపిలు భూమిరెడ్డి, తిమ్మరాయుడు, నాయకులు వైజి.రమణపూసామోహన్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, అయూబ్, రాఘవరెడ్డి, ఎల్లారెడ్డి, సర్పంచ్ డిఆర్.అమరావతమ్మ వెంకటరమణారెడ్డి మండల యువత అధ్యక్షులు శెట్టిసీతారామ్‌బాబు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం బి.కొత్తకోట, ములకలచెరువు మండలాల్లో మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి పర్యటించి పలు ప్రారంభోత్సవాలు, శంకుస్తాపన కార్యక్రమాలు నిర్వహించారు.



కస్తూరిబా పాఠశాలలో భూమిపూజ చేస్తున్న దృశ్యం

# విద్యుత్ ఉద్యోగుల కార్మిక సమస్యలను పరిష్కరించాలి

యర్రగుంట్ల జులై 14 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మిక సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని ఏఐటియుసి ఆర్టిపిపి ప్రాంతీయ కార్యదర్శి కే ఓబులేసు జెన్కో కాంట్రాక్టు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎన్ రాము లు కోరారు సోమవారం ఆర్టిపిపి మెయిన్ గేటు వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు , కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని అనేక మార్లు విన్నవించిన యాజమాన్యం స్పందించకపోవడంతో పోరాటానిక సిద్ధం అయ్యామన్నారు. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ప్రతిపాదికన చాలీచాలని జీతాలతో ఉద్యోగ భద్రత లేకుండా పనిచేస్తున్న వారందరికీ మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా సంస్థనే నేరుగా జీతాలు చెల్లించి అందరిని రెగ్యులర్ చేయాలన్నారు . 2022 పి ఆర్ సి వేతన బకాయలు మొత్తాన్ని ఒకేసారి చెల్లించాలన్నారు . విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ సిబ్బందికి అర్హత ఉన్నప్పటికీ ప్రమోషన్లు కరువయ్యాయి సంవత్సరాలు గడుస్తున్నా వారికి ప్రమోషన్లు ఇవ్వలేదన్నారు ,తక్షణమే వారికి అర్హతకు తగిన ప్రమోషన్లు ఇవ్వాలన్నారు . విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ అపరమిత నగదు రహిత వైద్య సేవలు అందించాలని , విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగులు కార్మిక సమస్యల పరిష్కారం కోసం, వారి సమస్యలు యాజమాన్యానికి ప్రభుత్వానికి తెలియజేయాలంటే గుర్తింపు సంఘ ఎన్నికలు నిర్వహించాలన్నారు . విద్యుత్ సంస్థ విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులు కార్మిక సమస్యల పరిష్కారం కోసం దశల వారి పోరాటాలు చేసి జూలై 21న చలో విజయవాడకు పిలుపునిచ్చామన్నారు 21న ఉద్యోగులు కార్మికులు తరలిరావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్టిపిపి ప్రాంతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహులు, బాల సుబ్బయ్య , కాంట్రాక్టు కార్యదర్శి వి. సాంబశివారెడ్డి పి సుబ్బరాయుడు దస్తగిరి ది. శివన్న సి. గంగాధర , వి గంగా సురేష్ ఎస్ రమణయ్య తదితరులు పాల్గొన్నారు



# మండలం అభివృద్ధి కి కృషి చేస్తా

**రామసముద్రం జులై 14 ప్రభాతవార్త**

మండల పరిధిలోని చెంబకూరు అభివృద్ధికి కృషి చేస్తానని మదనపల్లి ఎమ్మెల్యే షాజాహాన్ బాషా తెలియజేశారు. సోమవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మేజర్ పంచాయతీ చెంబకూరు గ్రామంలో ఇంటింటికి సుపరిపాలన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కొనసాగించారు. ఎమ్మెల్యే కు పూల మాలలు వేసి ఘనంగా స్వాగతం పలికిన చెంబకూరు టిడిపి నాయకులు.ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ముఖ్య మంత్రి చంద్రబాబు పరిపాలన గురించి వారితో మాట్లాడి అవ్వ తాత లకు పెన్షన్ 4000,6000 ఇస్తున్నారని విద్యా ర్థులకు తల్లికి వందనం 15000 ఇచ్చారని విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పథకం ద్వారా పిల్లలకు సన్న బియ్యం అన్నం పెడుతున్నారని, మహిళలకు ఆగస్ట్ నుండి జిల్లాలో ఎక్కడకి వెళ్లిన ఫ్రీగా వెళ్ళచ్చు అని మహిళ లకు తెలియజేసారు. చెంబకూరు గ్రామానికి అన్ని విధాల మోలిక సదుపాయాలు కల్పించేందుకు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు చిత్తశుద్ధితో పని చేస్తామని, అతి త్వరలోనే సమస్యలను పరిష్కరించి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలియజేశారు. సిమెంట్ రోడ్లు, త్రాగునీరు కూటమి ప్రభుత్వం లో ఏపీ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు 2047 విజన్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రపంచ పటంలో నెంబర్ వన్ స్థానంలో నిలిపేందుకు అన్ని విధాల అలాగే యువతకు ఉద్యోగ అవకాశాలు మరెన్నో సంక్షేమ పథకాలను చేపడుతూ నిరుపేద కుటుంబాలను ఆదుకుంటామన్నారు.త్వరలోనే మదనపల్లి నుండి రామసముద్రం కు డబుల్ రోడ్డు పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్ , తిప్పన్న, రాం మూర్తి,చలపతి నాయుడు, ఇంజం వెంకటరమణ, పెద్దిరెడ్డి,కృష్ణం రాజు రూపేష్ రెడ్డి, శివారెడ్డి రాజేష్ స్వామి,వికాస్ స్వామి,రెడ్డి వారిప్రదీప్ రెడ్డి,లోకనాథ్ రాజు,హోటల్ నారాయణ స్వామి,మాజీ జడ్పీటీసీ లు,మునివెంకట స్వామి, శివశంకర,జి. శివకుమార్ రెడ్డి,నడింపల్లె రమేష్,, మండల మాలమహా నాడు అధ్యక్షులు కృష్ణప్ప, టేక్ పల్లె రమణ, సుబ్రహ్మణ్యంనాయుడు, భువనేశ్వర్ రెడ్డి, మిట్ట పల్లె నాగరాజ,అధికారులు ఇంచార్జ్ ఎంపిడిఓ భానుప్రసాద్, ఎస్సై రమేష్ బాబు, ఏఈ మస్తాన్ వల్లి, ఏపీ ఎం సాంబశివ,ఏపీఓ మాధవి హౌసింగ్ రాజేశ్వరి, పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీతోనే సుపరిపాలన : చమర్తి జగన్ మోహన్ రాజు

**రాజంపేట,జూలై14 ప్రభాతవార్త**

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీతోనే సుపరిపాలన సాధ్యమని పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలిపారు.సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రాజంపేట మండలం ఊటుకూరు గ్రామపంచాయతీ చంగల్ రాయుడు,నామా హరినాథ్,కె.స నరసింహ, మలిశెట్టి సుబ్బరాయుడు ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి సోమవారం ఆయన ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి 13,000 రూపాయలు, దీపం పథకం కింద అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు, , అలాగే ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంబిస్తున్నామని తెలియజేశారు. అదేవిధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో వృద్ధులకు, నెలకు 4000 రూపాయలు, దివ్యాంగులకు 6000 రూపాయలు, కిడ్నీ కాలేయం తల సేమియా వ్యాధిగ్రస్తులకు నెలకు 10,000 రూపాయలు, పూర్తి అంగవైకల్యం కలిగిన వారికి 15 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభం కాబోతుందని,అన్నా క్యాంటీన్లో పునరుద్ధరించి కేవలం ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు.ఒక్క సంవత్సరంలోనే రాష్ట్రానికి పలు బహుళ జాతి కంపెనీలను తీసుకువచ్చి వేల సంఖ్యలో ఉద్యోగ కల్పన చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్,రాజంపేట మండల అధ్యక్షుడు గన్నే సుబ్బనరసయ్య నాయుడు, మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ కుమార్ రాజు, దొంతం శివకుమార్, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య గీతాంజలి రమణ, ఊటుకూరు నీటి సంఘం చైర్మన్ హరినాథ్,ఊటుకూరు చెంగల్ రాయుడు,సుబ్రహ్మణ్యం రాజు, మలిశెట్టి సుబ్బరాయుడు, కొండయ్య రాజు,మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ,కె.స నరసింహ, కళాధర్,ఉద్దండపు సుధాకర్, కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,పరశురాం నాయుడు తదితరులు పాల్గొన్నారు.



ఊట్కూర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న జగన్మోహన్ రాజు

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవు

**సిద్ధవటం జూలై14 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన సిద్ధవటం లోని ప్రభుత్వకార్యాలఆవరణాలు బహిరంగ ప్రదేశాలు, కోటకు వెళ్లే రహదారి నందు మద్యం సేవిస్తే చర్యలు తప్పవని మండల ఎస్సై మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో సోమవారం దండోరావేపించడమైనది మండల కేంద్రమైన సిద్ధవటం పోలీస్ స్టేషన్లో ఎస్సై మహమ్మద్ రఫీ సోమవారం మాట్లాడుతూ సిద్ధవటం లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు కోటకు వెళ్లే రహదారి బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని రాత్రి వేళలో రహదారికి అడ్డంగా గోవులు ఉంటున్నాయని రాత్రి వేళల్లో వాహనాలకు మరియు ప్రజలకు ఇబ్బందికరంగా ఉందని సంబంధిత గోవుల యజమానులు జాగ్రత్త వహించి గోవులను రోడ్లపైకి రాకుండా చూడాలని అన్నారు పెన్నా నదికి వరదనీరు ఎక్కువగా వస్తున్నాయని పెన్నా నది వద్దకు ఎవరు వెళ్ళవద్దని కొత్త వ్యక్తులు ఎవరైనా పెన్నా నది వద్ద ఉంటే వెంటనే సమాచారం తెలపాలని సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ముక్తి రామలింగేశ్వర ఆలయం భూముల వేలం ఆదాయం 3,73,500

**ప్రొద్దుటూరు అర్బన్, జులై 14, ప్రభాతవార్త :**



స్థానిక రామేశ్వరం లోని శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన సోములవారి పల్లె పంచాయతీ లోని 39 ఎకరాల 84 సెంట్లు గల భూములకు సోమవారం దేవస్థానం నందు బహిరంగ వేలంపాట నిర్వహించగా బహిరంగ వేళం నందు 3,73,500 రూపాయలు వచ్చిందని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి శ్రీధర్, దేవస్థానం పాలకమండలి చైర్మన్ రాజారెడ్డి తెలిపారు. గతంలో 1,30,500 రూపాయలు గుత్త చెల్లించగా ప్రస్తుతం అంతకన్నా 243,000 అదనపు ఆదాయం వచ్చిందని వివరించారు. అదేవిధంగా దేవస్థానం హుండీలు ప్రొద్దుటూరు డివిజన్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో లెక్కించగా 127,657 రూపాయల ఆదాయం వచ్చిందని తెలిపారు.

# కేసీ కెనాల్‌కు కావాల్సిన లస్కర్‌లను ఏర్పాటు చేయాలి

## ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

**రాజుపాళెం, జూలై 14, ప్రభాతవార్త:**



కేసీ కెనాల్ నీరు చివరి ఆయకట్టు వరకు అందించేందుకు కాలువ బాగోగులు చూసుకునేందుకు కావల్సిన మంది లస్కర్‌లను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. సోమవారం రాజోలి ఆనకట్ట వద్ద కేసీ కెనాల్‌కు నీటిని విడుదల చేసిన సంధర్భంగా నీటి పారుదల శాఖ ఈఈ తో ఫోన్ లో మాట్లాడి కేసీ కెనాల్‌పైన లస్కర్‌లను సంపూర్తిగా ఏర్పాటుచేయాలని, ప్రస్తుతం 26మంది పని చేస్తున్నట్లు వారు ఏ మాత్రం సరిపోరని మరో 50మందిని అదనంగా కావాలని కోరారు. ఈ విశయపై ఇరిగేషన్ శాఖ మంత్రితో మాట్లాడి లస్కర్‌లను నియమించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మెన్ గురివిరెడ్డి, కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూలరీ కమిటీ చైర్మెన్ రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ రాఘవరెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు తోట మహేశ్వర్ రెడ్డిలు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**దువ్వూరు, జూలై 14, ప్రభాతవార్త:**



కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని వారి అభివృద్ధే తమ ధ్యేయం అని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. సోమవారం కుందూ నదిలోని రాజోలి వద్ద కేసీ మైదుకూరు కాలువకు నీటిని విడుదల చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ 15సంవత్సర కాలంలో మొట్ట మొదటి సారిగా జూలై నెలలో నీరు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురవడంతో నీటిని విడుదల చేయడం సాధ్యం అయిందన్నారు. గత ఎన్నో ఏళ్లుగా ఆలస్యంగా నీరు రావడం పంటలు సక్రమంగా పండక పోవడం జరుగుతూ ఉండేదని, ఈ ఏడాది ముందుగాను నీరు రావడంతో అధిక దిగుబడులు సాధించవచ్చు అన్నారు. గత వైకాపా పాలనలో కేసీ కాలువ మరమ్మత్తులకు ఒక్క రూపాయి కూడ ఖర్చు పెట్టలేదని తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తరువాత కోటి 60లక్షల రూపాయలతో పనులు జరుగుతున్నాయని అన్నారు. 92వేల ఎకరాలకు కడప జిల్లాలో నీరు అందే అవకాశం ఉందన్నారు. రాజోలి నిర్మాణం చేపడితే ఎక్కువ లాభం ఉంటుందని అయితే ఎక్కువ భూసేకరణ చేయవలసి వస్తున్నందున దానికి అనుగుణంగా అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులు పూర్తి చేస్తే కానీ కేసీ కాలువ కింద 2 పంటలకు నీరు అందుతుందని అన్నారు. అందుకు గాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు 35కోట్ల రూపాయలు కేటాయించవలసిందిగా కోరినట్లు తెలిపారు. సోమవారం రాజోలి వద్ద కేసీ కాలువకు 200క్యూసెక్కుల నీటిని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌తో కలిసి అధికారులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ బాల చంద్రారెడ్డి, డీఈ పుల్లయ్య, దువ్వూరు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మెన్ కోనేటి హరినాధ్, దువ్వూరు, మైదుకూరు మండలాకు చెందిన టీడీపీ నాయకులు పాల్గొన్నారు. అలాగే ఈఈ పుల్లయ్య, ఈఈలు పవన్‌కుమార్ రెడ్డి, జమాల్ వల్లి, గురు మోహన్‌లు పాల్గొన్నారు.

# తంబళ్లపల్లె సమస్యలపై మంత్రి జనార్దన్ రెడ్డి హామీ.

**తంబళ్లపల్లె జూలై 14 ప్రభాతవార్త ః**

తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రం సమస్యలపై తంబళ్లపల్లె ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి సూచనలతో దృష్టి సారించి పరిష్కారానికి కృషి చేస్తాన ని రాష్ట్రమంత్రి బీసీ జనార్దన్ రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం తంబళ్లపల్లె మండలం నుండి వందలాదిగా వాహనాలలో స్వచ్ఛందంగా ముదివేడు క్రాస్ చేరుకొని మంత్రి జనార్దన్ రెడ్డి తో పాటు దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తంబళ్లపల్లె నుండి శివపురం రోడ్డు నిర్మాణం, మల్లయ్య కొండ మరింత అభివృద్ధి తోపాటు పెద్దేరు ప్రాజెక్టు ప్రముఖ పర్యాటక కేంద్రాలు గా ఏర్పాటు, చిన్నేరు, దబ్బల గుట్టపల్లి ప్రాజెక్ట్ ల కాలువల నిర్మాణం చేపట్టి నిర్వాసిత రైతులకు పరిహారం చెల్లించాలని, తంబళ్లపల్లెలో డిగ్రీ కళాశాల, పలు రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని టిడిపి శ్రేణులు కోరారు. వారి సమస్యలపై స్పందించిన మంత్రి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి సారథ్యంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో తంబళ్లపల్లె మండల నాయకులు మంత్రి జనార్దన్ రెడ్డి తో పాటు ఇంచార్జ్ జయచంద్రారెడ్డికి జయ జయ ధ్వానాలు పలికారు.



# కుర్తీపై పూల అందం



సీజన్‌ని బట్టి సౌకర్యవంతమైన దుస్తుల్ని ఎంచుకుంటాం. వాటికి అనుగుణంగానే ట్రెండ్‌లూ పుట్టుకొచ్చేస్తాయి. మొన్నటివరకూ జర్దోసీ ...రుపులు జిగేల్ మంటే, ఆపై సీక్విన్‌లు సందడి చేశాయి. ...ప్పుడు ఫ్లోరల్ ప్రింట్ల వంతు వచ్చేసింది. అలాగని పూల ...న్ కొత్తది కాకపోయినా బ్లూమింగ్ ప్రింట్స్ అంటూ వచ్చిన ఈ ఫ్లోరల్ డ్రెస్‌లు మాత్రం యువతరం మనసు దోచేస్తున్నాయి. కుర్తీలు, కో ఆర్డ్‌సెట్స్.. ఇలా అమ్మాయిలు ధరించే ప్రతి డ్రెస్‌పైనా కనిపిస్తున్నాయి. అలాగని, దుస్తులపై అక్కడకనచిన్నచిన్నగా ఈ పూలు కనిపిస్తాయనుకుంటే పొరపాటే. ఆర్టిస్ట్‌ల ఆబ్‌స్ట్రాక్ట్ ఫ్లోరల్ పెయింట్‌ని తలపిస్తూ పెద్ద పెద్ద పూలతో కనికట్టు చేస్తున్నాయని.. పూలంటే అమితంగా ఇష్టపడే అమ్మాయిలను కట్టిపారేస్తున్నాయి. మీకూ నచ్చాయి కదూ!







# ఫ్రిజ్‌ను ఎలా వాడుతున్నారు?



**మారుతోన్న కాలానికి అనుగుణంగా మనలో** చాలామంది ఇళ్లలో ఫ్రిజ్ వాడకం పెరిగింది. తాజా పండ్లూ, కూరగాయలూ, పాలు, మిగిలిన కూరలేవైనా సరే.. మొదట వెళ్లేది ఫ్రిజ్‌లోకే కదా! ఆహారం పాడవ కుండా ఉంటుందనుకుంటాం కానీ, దానివల్ల కలిగే నష్టాలూ బోలెడు.. వండిన ఆహారమైనా, వండనిదైనా సరే.. ఫ్రిజ్‌లో పెడితే అందులోని పోషకాలు ముఖ్యంగా విటమిన్-సి, బి లు నాశనమవుతాయట. చల్లని వాతావరణంలో బ్యాక్టీరియా వృద్ధిచెందే అవకాశమూ ఎక్కువే. తద్వారా రోగనిరోధక శక్తి తగ్గిపోయి జలుబు, దగ్గు, జ్వరం..లాంటి వైరల్ వ్యాధుల బారినపడతాం. మొదట రుచిలో మార్పు కనిపిస్తుంది. ఆ తరవాత వాసన కూడా మారిపోతుంది. దీర్ఘకాలం ఇలానే తింటుంటే అనారోగ్యం పాలవుతామని చెబుతున్నారు నిపుణులు. ఎలా భద్రపరచామనననదీ ముఖ్యమే.. నిజానికి ఒక్కో ఆహార పదార్థాన్నీ ఒక్కో ఉష్ణోగ్రత వద్ద భద్రపరచాలి. వండినవీ, వండకుండా ఉన్నవీ, పాల ఉత్పత్తులు.. వంటివన్నీ వేటికవే వేరుగా ఉంచాలి. వండిన ఆహారాన్ని గ్లాస్ లేదా మెటల్ డబ్బాల్లో ఉంచడం శ్రేయస్కరం. పచ్చి కూరగాయలూ, పండ్లలో నీటిశాతం తగ్గకుండా జాగ్రత్తపడాలి. ఎక్కువగా ఫ్రిజ్‌లో ఉంచిన ఆహారం తినే వాళ్లు తరచూ అనారోగ్యాలకూ గురవుతున్నారట. కమర్షియల్ కంటే ఇంట్లో రిఫ్రిజిరేటర్ వల్ల ఆహారం కలుషితం అయ్యే అవకాశాలు మూడురెట్లు అధికంగా ఉన్నాయని పరిశోధనలూ చెబుతున్నాయి. కాబట్టి, ఫ్రిజ్‌లోని ఆహారానికి సరిగా మూతలు పెట్టడంతోపాటు ఎక్కువరోజులు ఆహారం నిల్వ ఉండకుండా చూసుకోవాలి. ఫ్రిజ్‌ను ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలి. డైరీ ఉత్పత్తులూ, వండిన ఆహారం, వండని కూరగాయలూ, పండ్లూ వంటి వాటిని విడివిడిగా సర్దుకోఆలి. అన్నింటికంటే ముఖ్యంగా ఫ్రిజ్‌లో అవసరమునననవీ, లేనివీ పెట్టేసి నింపేయ కూడదు. దానివల్ల పోషక విలువలు తగ్గిపోవడమే కాక, నాణ్యతా తగ్గుతుంది. కాబట్టి, అవసరమై నంత మేరకే వండుకోవడం అలవాటు చేసుకోవాలి. ఒక్కోసారి మిగిలినా, వెంటనే తినడానికి ప్రయత్నించాలి. అప్పుడే ఆరోగ్యంగా ఉండగలం.

# ఈ పెరటి తోటలు ప్రత్యేకం !



**బాల్కనీ లోనో,** పెరట్లోనో కాస్తంత చోటుంది కదా.. నాలుగు పూల మొక్కలో, పండ్ల మొక్కలో పెంచేద్దాం.. అనుకోవడం పాత ట్రెండ్. మహిళల ఆలోచనలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. తాము చేసే పని ఇతరులకన్నా భిన్నంగా ఉండాలని కోరుకుంటున్నారు.

ఈ నేపథ్యంలోనే పెరటి తోటల పెంపకంలో రకరకాల కాన్సెప్ట్‌లూ వచ్చేశాయి. ఒకసారి వాటిని చూసేయండి.

**సలాడ్ గార్డెన్:** మనమంతా కాయగూరలను సలాడ్‌లుగా చేసుకుని తింటాం కదా. అందులో ఎక్కువగా ఉపయోగించే ముల్లంగి, చెర్రీ టమాటా, పాలకూర, క్యారెట్, కీరదోస వంటివి ఒకేచోట పెంచేస్తారు. ఇక వాటి కోసం వెదుక్కునే పని ఉండదన్నమాట.

**హెర్బల్ గార్డెన్:** ఔషధ గుణాలుననన మొక్కలనీనన ఒకే వేదికపై పెంచడం కొత్త ట్రెండ్. తులసి, అరిగానో, వాము, పుదీనా, మెంతులు, రోజ్‌మెరీ వంటివన్నీ పెరట్లో పెంచేస్తున్నారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఏవైనా వచ్చాయనుకోండి పెరట్లోని మొక్కలను ఉపయోగించి చిట్కాలు పాటిస్తే చాలు. ఇంకా వంటల్లోనూ వాటిని వాడుకోవచ్చు.

**సాస్ గార్డెన్:** రకరకాల సాస్‌లు, సూప్‌లలో సాధారణంగాాడే పదార్థాలను పెరట్లోనే పండించేస్తున్నారు. బుష్ టమాటా, తులసి, ఉల్లి, అరిగానో వంటివి ఈ గార్డెన్ ఉంటాయి.

# డెంగ్యూ జ్వరంతో అంగన్వాడి టీచర్ మృతి..

**సుండుపల్లె, జూలై 14, ప్రభాతవార్త:**

డెంగ్యూ జ్వరంతో అంగన్వాడి టీచర్ ఉమ్మడిశెట్టి లక్ష్మీ ప్రసన్న (35)మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని జి .రెడ్డివారిపల్లె గ్రామపంచాయతీ కొరివి వాండ్ల పల్లిలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. లక్ష్మీ ప్రసన్న కొరివి వాండ్ల పల్లెలో అంగన్వాడి టీచర్ గా విధులు నిర్వర్తిస్తూ ఉండేది. వారం రోజుల క్రితం నుండి జ్వరంతో బాధపడుతూ సుండుపల్లె మరియు పీలేరు లోని ఆసుపత్రులలో ప్రాథమిక చికిత్స పొందుతూ రక్త పరీక్షలలో డెంగ్యూ జ్వరం అని తేలడంతో మెరుగైన చికిత్స కోసం తిరుపతి స్విమ్స్ కు వెళ్లి అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మరణించింది.

# దాడి ఘటనపై కేసు నమోదు..

**సుండుపల్లె, జులై 14, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని చిన్న గొల్లపల్లి గ్రామపంచాయతీ కుంగూట వడ్డేపల్లి కు చెందిన ఆరుగురిపై దాడి ఘటనలో కేసు నమోదు చేసినట్లు ఎస్సై ముత్యాల శ్రీనివాసులు తెలిపారు. పోలీసుల వివరాలు మేరకు పాత భూములు మరియు బోరు నీరు పై ఇరువురు దాడి చేసుకున్నట్లు తెలిపారు. దాడికి పాల్పడిన ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.


## CHANGE OF NAME

KANGATI SEELAM SUNEETHA (Old Name) w/o KANGATI Venkata Ramana Reddy D/no : 2/294 Raja Reddy Street Opposite New Driving School, kadapa town Y.s.r. Kadapa (Dist) Ap., I Changed my name SEELAM SUNEETHA (New Name) now everybody follows my name SEELAM SUNEETHA

## పాస్‌పోర్టు పోయినది

తుమ్మిశెట్టి మోనిక భర్త తుమ్మిశెట్టి మహేష్ అడ్రస్: 81335, రామాంజనేయ నగర్, బద్వేల్ టౌన్, గోపవరం మండలం వైఎస్ఆర్ కడప జిల్లా, ఏపీ బద్వేల్ నుండి కడపకు పోవడానికి బస్సు కోసం వేచి ఉండగా నా బ్యాగు పోయినది అందులోని నా పాస్పోర్ట్ కూడా పోయినది నెంబర్: T1702509 దొరికిన వారు పై అడ్రస్ కు తెలియజేయగలరు.

## విగ్రహ ధ్వంసం కారుకులపై చర్యలు తీసుకోండి

### వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్

**మదనపల్లె, జులై 14 ప్రభాతవార్త :**

పట్టణ సమీపంలోని అంకిశెట్టి గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న బుద్దిని కొండపై జరిగిన విగ్రహాల ధ్వంసం కారకులపై చర్యలు తీసుకోవాలని వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ తెలిపారు. సోమవారం పార్టీ నాయకులతో కలసి ఆయన విగ్రహాలు ధ్వంసమైన బుద్దినికొండను సందర్శించారు. ధ్వంసం చేయబడ్డ బుద్దిని విగ్రహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్దినికొండపైన విగ్రహాలు ఏర్పాటు, విద్యుత్, నీరు, రోడ్డు, భూమి చదును కోసం శ్రమించిన పిటిఎం శివప్రసాద్‌ను ప్రశంసించారు. విగ్రహాలను ఎందుకు ధ్వంసం చేశారో అని మొదటి నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. బుద్దినికొండపైన స్మారక చిహ్నం ఏర్పాటు చేసి ప్రభుత్వమే పర్యాటక కేంద్రంగా రూపకల్పన చేయాలని సూచించారు. విగ్రహాల ధ్వంసం ఘటనపైన పోలీసులు వేగవంతంగా విచారణ జరిపి దోషులను శిక్షించాలన్నారు. బుద్ధవిగ్రహాల ధ్వంసం వెనుక ఉన్న కుట్రలపై కూడా నిగ్గు తేల్చాలన్నారు.



ధ్వంసమైన విగ్రహాలను పరిశీలిస్తున్న నాయకులు

## 20న మూర్ఛవ్యాధిపై వైద్య క్యాంపు

**మదనపల్లె, జులై 14 ప్రభాతవార్త :**

పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్ట వద్ద ఉన్న వెలుగు ప్రత్యేక పాఠశాలలో మూర్ఛవ్యాధిపై ఈనెల 20న మెడికల్ క్యాంపు నిర్వహించనున్నట్లు వెలుగు స్కూల్ సెక్రెటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. రెండు నెలలకు ఒక్కసారి మూడవ ఆదివారం ఉదయం 9గంటల నుంచి 1గంట వరకు వైద్యపరీక్షలు నిర్వహించబడుతాయన్నారు. విజయవాడ జీబీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ గోపాలన్, శివనారాయణ ఎండిడిఎం స్ఫూర్తితో మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్యపరీక్షలు చేసుకునే వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వివరాలకు సెల్‌నెంబర్లు 7799996609ను సంప్రదించాలని కోరారు.

## అమ్మవారి ఊరేగింపులో ఘర్షణ ఒకరికి గాయాలు

**రామసముద్రం, జులై 14 ప్రభాతవార్త :**

మండలంలోని దుర్గాలమ్మ అమ్మవారి ఊరేగింపు ఆదివారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ ఊరేగింపులో కొందరు యువకులు మధ్య ఘర్షణ చోటు చేసుకొని ఒకరికి తీవ్ర గాయాల అయ్యాయి. అమ్మవారి ఊరేగింపు ఎగువ పెట్రోలు బంకు వద్దకు రాగానే దుర్గమ్మ కాలనీకి చెందిన మునెమ్మ కుమారుడు ధనుష్ ఊరేగింపులో డ్యాన్స్ వేస్తున్నాడని దిగువ హరిజనవాడకు చెందిన జగదీష్, మరికొంతమంది యువత కలసి ధనుష్‌పై దుర్భాషలాడి ఘర్షణకు దిగారు. దీంతో గాయపడిన ధనుష్ పుంగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్సలు అందిస్తున్నారు. బాధితుని కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



గాయపడిన ధనుష్

## ఫ్యాన్లు ఆఫ్ చేయడంతో మండిపడుతున్న ప్రయాణికులు

**కడప జులై 14 ప్రభాతవార్త.**

కడప ఆర్టీసీ బస్టాండు నిత్యం వేలాది మందితో ప్రజలు ప్రయాణం కొనసాగిస్తూ ఉంటారు సోమవారం కడప ఆర్టీసీ బస్టాండ్‌లో కరెంటు ఉన్నా కూడా ఆర్టీసీ అధికారులు ఫ్యాన్లు ఆఫ్ చేయడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. ఎండల తీవ్రతతో ఉక్కపోతుతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ఫ్యాన్లు ఆఫ్ చేసిన ఆర్టీసీ అధికారులపై చర్యలు తీసుకోవాలని బస్టాండ్ లోని ప్రయాణికులు కోరుతున్నారు. బస్టాండ్ లో పెద్ద సైజులో నాలుగు కూలర్లు కేవలం అలంకారప్రాయంగా ఉన్నాయని అవి కూడా పనిచేయడం లేదని కనీసం సేద తీర్చుకునేందుకు ఫ్యాన్లు కూడా ఆఫ్ చేయడం ఆర్టీసీ అధికారులపై ప్రయాణికులు మండిపడుతున్నారు ఏదైనా ఫ్యాన్లు రిపేరు ఉంటే ఉదయం పూట యుద్ధ ప్రాతిపదికన రిపేరు చేయాలని ప్రయాణికులు అంటున్నారు.



## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలు



**రామాపురం జులై14 ప్రభాతవార్త**

అన్నమయ్య జిల్లా లో50 మెట్రిక్ టన్నుల ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను అమ్మకాలు జరిగినట్టు జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి వెంకట మోహన్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయానికి ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 30 మండల కేంద్రాల్లో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలకు స్టాల్స్‌ను ఏర్పాటు చేసి నేరుగా రైతులు విక్రయించుకునే విధంగా రైతు సాధికారత సంస్థ ప్రకృతి వ్యవసాయం ఏర్పాటు చేసింది అన్నారు. మార్కెటింగ్ జూనియర్ పి ఈ పవన్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా స్టాల్స్ ద్వారా 20 లక్షల రూపాయల మార్కెటింగ్ జరిగినట్లు పేర్కొన్నారు. మండల వ్యవసాయ అధికారి నాగమణి మాట్లాడుతూ మండలంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు వాడకం వల్ల ఆరోగ్యపరంగా ఎంత మేలు చేగుతాయని ప్రజలందరూ రసాయనిక క్రిమిసంహారక మందులు వాడకం లేని కూరగాయలు ఆకు కూరలు పండ్లు కొనుగోలు చేసుకుని ఆరోగ్యాన్ని రక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల మార్కెటింగ్ మాస్టర్ ట్రైనర్ రవీంద్ర గౌడ్ మాడల్ మేకర్ సదాశివరెడ్డి ఇన్చార్జిలో వెంకటరామిరెడ్డి సుధాకర్ హరి కదిరునిషా రెడ్డమ్మ ఐసిఆర్‌పిలు రైతులు మహిళలు పాల్గొన్నారు.

## జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**యర్రగుంట్ల జులై 14 ప్రభాతవార్త**

పట్టణ పరిధిలోని సిపిఐ కార్యాలయంలో యర్రగుంట్ల సిబిఐ మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి సభ్యులు ఎం.వి రమణారెడ్డి మాట్లాడుతూ జులై 22 నుంచి 24వ తేదీ వరకు కడప జిల్లా మహాసభలు బద్వేలు జరుగుతున్నాయి. ఈ యొక్క సభలకు యర్రగుంట్ల మనంచి పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి మండలంలోని సమస్యలను మహాసభలో చర్చించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. పూర్తికని సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి, భవిష్యత్తు ఉద్యమరూపణ చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శరత్ కుమార్, ఏఐఎస్ఎఫ్ నాయకులు లీలా కృష్ణ,మున్నా తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్ర రికార్డుల తనిఖీ.

**తొండూరు జులై 14 ప్రభాతవార్త:**

మండలంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను మధ్యాహ్నం ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఖజమొహిద్దీన్ ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను, నివేదికలను పరిశీలించారు. సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అన్ని రకాల సేవలు సకాలంలో అందించాలని సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని, సమయ పాలన పాటించాలని తెలియచేసారు, కాలానుగుణ వ్యాధులపై అప్రమత్తత కలిగి ఉండాలని తెలిపారు. డాక్టర్ ఆరిఫుల్లా, డాక్టర్ రేష్మా, కమ్యూనిటీ ఆరోగ్య అధికారిని విజయ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి మల్లయ్య, మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, సీనియర్ అసిస్టెంట్ నరేష్, సూపర్వైజర్ శశికళ తదితర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## రేపటి నుంచి మున్సిపల్ కార్మికులు సమ్మె

### సమ్మె నోటీసు కమిషనర్ అందజేత

**(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)**

రాజంపేట మున్సిపల్ కార్మికులు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సమ్మె చేయాలని వినతి పత్రాన్ని సోమవారం మున్సిపల్ కమిషనర్‌కి శ్రీనివాస్‌కు అందజేశారు. ప్రధానంగా ప్రభుత్వాలు మారినా కార్మికులు జీతాలు కానీ, పథకాలు కానీ అందరం లేదు, సాక్షాత్తు సుప్రీంకోర్టు కనీస వేతనం ప్రతి కార్మికుడికి 26000 ఇవ్వాలని చట్టం చేసినా ఇంతవరకు ప్రభుత్వాలు అమలు చేయడం లేదు. ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు ఏ కార్మికుడికి కూడా అమలు కావడం లేదన్నారు. ఇన్నిసార్లు అధికారులకు విన్నవించినా ప్రభుత్వానికి తెలియపరిచినా ఉపయోగం లేదు. ఇప్పుటి కైనా కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లా అధ్యక్షుడు సిహెచ్ చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు చిట్వేల్ రవి కుమార్, మున్సిపల్ జిల్లా నాయకురాలు లక్ష్మీదేవి ప్రసాదు, రమణలు పేర్కొన్నారు.



## వివాహిత మిస్సింగ్ కేసు నమోదు

**ముద్దనూరు, జులై 14, ప్రభాతవార్త:**

మండలంలోని ఆకుతోటపల్లె గ్రామానికి చెందిన 32 సంవత్సరాల దేవేపల్లె అంకాలమ్మ ఈ నెల 9వ తేదీ నుండి కనిపించకుండా పోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల గ్రామాలు మరియు బంధువుల ఆరా తీయగా ఆమె ఆచూకీ తెలియకపోవడంతో ఆమె అన్న నల్లబల్లె వీరాంజనేయులు ఫిర్యాదు మేరకు సోమవారం నాడు సిఐ దస్తగిరి కేసు నమోదు చేసినట్టు తెలిపారు.ఆమె ఆచూకీ తెలిసిన వారు 91211 00614 సీఐ నంబర్‌కు సమాచారం ఇవ్వాల్సిందిగా ఆయన కోరారు.

## నియోజకవర్గ మహాసభ జయప్రదం చేయండి

**బద్వేలు, జూలై 14, ప్రభాత వార్త**

ఈ నెల 17వ తేదీన సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ మొట్టమొదటి నియోజకవర్గ మహాసభ స్థానిక ఎన్జీవో హోం నందు జరగనున్నదని, మహాసభకు బద్వేల్ నియోజకవర్గంలోని ప్రజలు, వామపక్ష శ్రేయోభిలాషులు, పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని భగత్ సింగ్ నగర్‌లో గల పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలో అన్ని రకములైన ప్రకృతి సంపద, వనరులు ఉన్నప్పటికీ పాలక పార్టీల మరియు ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగా వెనకబాటుతనానికి గురైందన్నారు. నియోజకవర్గం అభివృద్ధి బాట పట్టాలంటే ఉద్యమాలే మార్గమని తెలియజేశారు. అందులో భాగంగానే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ మొట్టమొదటి మహాసభ జూలై 17వ తేదీ పట్టణంలోని ఎన్జీవో హోం నందు నిర్వహించుకుని ఈ మహాసభ వేదికగా నియోజకవర్గ అభివృద్ధికి కావలసిన భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకొని ముందుకు సాగనున్నామన్నారు.ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి బంగారు రావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఉదయ్ కిరణ్ హాజరుకానున్నారని తెలిపారు. కావున నియోజకవర్గంలోని అభ్యుదయవాదులు, మేధావులు, వామపక్ష పార్టీ అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తు న పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చంద్రమోహన్ రాజు, జకరయ్య నియోజకవర్గ పార్టీ నాయకులు రామరాజు, కే బాబు, నారాయణ, చంద్రపాల్, పాండు తదితరులు పాల్గొన్నారు.



## వాల్మీకి బోయల ఎస్టీ సాధనకు పోరాడుదాం

### ఏపివిబిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగినేని గోవింద్



**మదనపల్లి క్రైమ్, జులై 14 ప్రభాతవార్త.**

వాల్మీకి బోయలకు ఎస్టీ హోదా లభించే వరకు ఐకమత్యంగా కలిసి పోరాడదామని ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయల సంఘం (ఏపివిబిఎస్) రాష్ట్ర అధికార ప్రతినిధి నాగినేని గోవిందు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏపీవిబిఎస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాగినేని గోవిందు మాట్లాడుతూ వాల్మీకి బోయల ఎస్టీ పునరుద్ధరణకు అన్ని సంఘాలు కలిసి రావాలని కోరారు. గత పాలకులు ఓటు బ్యాంకు రాజకీయాలతో వాల్మీకి బోయలను మోసం చేశారని మండిపడ్డారు. 2019 ఎన్నికల ప్రచారంలో భాగంగా దేశ ప్రధాని మోడీ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేస్తామని కర్నూలు సభలో హామీ ఇచ్చి మాట తప్పారన్నారు. ఇప్పటికైనా వాల్మీకి సంఘాలన్నీ కలిసి రావాలని, ఐక్య పోరాటం ద్వారానే మన ఎస్టీ హోదాను సాధించుకోవచ్చునన్నారు. అనంతరం నూతన కార్యవర్గమును ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడుగా చిన్నరెడ్డప్ప ఉద్యోగ సంఘం గౌరవ అధ్యక్షులుగా బోడిమల్ల ఈశ్వరయ్య, మహిళ విభాగం రాష్ట్ర సెక్రటరీగా ఒప్పుల భాగ్యలక్ష్మి, అన్నమయ్య జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలుగా నల్లబోతుల అనసూయ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా భూమిక, బాలాజీ జిల్లా ఉపాధ్యక్షురాలిగా కళావతి, మదనపల్లె అధ్యక్షుడిగా పిల్లి చంద్ర ఎన్నిక కాగా వీరికి కర్నూలు జిల్లా అధ్యక్షుడు యల్లార్తి అర్జున్ నియామక పత్రాలు అందజేశారు. మహర్షి వాల్మీకి సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు విష్ణు చైతన్య వీరికి మద్దతు తెలియజేశారు.

## కొనసాగుతున్న శివోహం అన్నప్రసాద సేవ



**ప్రొద్దుటూరు అర్బన్, జులై 14 ప్రభాతవార్త :**

స్థానిక అగస్త్యేశ్వరాలయంలో ప్రతి సోమవారం శివోహం అన్నప్రసాద సేవా సంఘం వారు నిర్వహించే అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఈ సోమవారం హైదరాబాద్ కు చెందిన దివంగత సగిలి కేశిరెడ్డి, భారతి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు సగిలి మాధవరెడ్డి, కోడలు అనిత సహకారంతో అన్నప్రసాద సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 600 మంది ప్రజలు పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లె రాం ప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షులు మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, సభ్యులు విష్ణు నారాయణ, విజయక మార్, లింగారెడ్డి, కల్లూరు ప్రభాకర్ రెడ్డి, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పూర్తయిన ఇంటింటికి సుపరిపాలన కార్యక్రమం

**ప్రొద్దుటూరు అర్బన్, జులై 14, ప్రభాతవార్త:**

రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఆదేశాల మేరకు ఇంటింటికి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాల రెడ్డి, నంద్యాల కొండారెడ్డి,నంద్యాల రాఘవరెడ్డిల ఆదేశాల మేరకు 31 వ వార్డు ఇన్చార్జి మార్తల గురివిరెడ్డి టీమ్ ఆద్వర్యంలో 450 కుటుంబ సభ్యులను కలిసి 123 బూత్ పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో వద్ది రెడ్డి మునిరెడ్డి, మార్తల మునిరెడ్డి,బోగాల వెంకటరామిరెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు



## కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన



**లక్కిరెడ్డిపల్లి; జూలై 14, ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యమని లక్కిరెడ్డిపల్లి క్లస్టర్ ఇంచార్జ్ యనమల మదనమోహన్ పేర్కొన్నారు. సోమవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి సూచనల మేరకు అనంతపురం గ్రామం ఈడిగపల్లి హరిజనవాడలలో తెలుగు తమ్ముళ్లు కలిసికట్టుగా సుపరిపాలనలో తొలి అడుగు పాంప్లెట్‌ని ఇచ్చి ప్రభుత్వ చేపెట్టిన సంక్షేమ పథకాలు తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్, అన్నదాత సుఖీభవ మరియు వృద్యాప, వికలాంగుల వితంతువుల పింఛన్ పెంచడం మరియు అభివృద్ధి కార్యక్రమాలను డోర్‌టుడోర్ వెళ్లి ఏడాది కాలంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ రాబోయే రోజుల్లో చేయబవు అభివృద్ధి సంక్షేమ పథకాలు తెలుపుతూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలు అభిప్రాయాలను మరియు సమస్యలను తెలుసుకొని వారు అందించిన విలువైన అభిప్రాయాలను మై టిడిపి యాప్ లో అప్డేట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యనుమల మదన్ మోహన్ తో పాటు గురు స్వామి సోడి వెంకటేశ్వర్లు సహదేవ, కావలి ఆంజనేయులు రవిశంకర్ రాయల్, హేమంత్,అంగడి రమణ, శంకర్, రెడ్డి శేఖర్,మనోహర్, ఓబులేసు, గంపల ఆంజనేయులు, మోహన తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ కార్మికుల సమ్మెలో భాగంగా వంటావార్పు



**ప్రొద్దుటూరు అర్బన్, జూలై 14, ప్రభాతవార్త :**

ఇంజనీరింగ్ కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధనకై సిఐటియుసి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా వంటావార్పు కార్యక్రమములో భాగముగా పొద్దుటూరు పురపాలక కార్యాలయం ఎదుట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా సిఐటియుసి జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి తవ్వ సురేష్ రెడ్డి,బాడీ బిల్డర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఇనాయతుల్లా మద్దతు ఇచ్చారు. ఇందులో భాగంగా కార్మికుల వేతనాలు సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం పెంచాలని, కార్మికులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఇందులకు గాను మద్దతు తెలిపిన నాయకులకు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు, ఇంజనీరింగ్ కార్మికుల యూనియన్ తరపున ధన్యవాదాలు తెలిపారు.

## టిడిపి మోసాలను ప్రజలకు వివరించాలి.





**మైదుకూరు, జులై 14, ప్రభాతవార్త:**

మైదుకూరు వైసీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి వైసిపి నాయకులు, కార్యకర్తల విస్తృతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. రీ కాల్ చంద్రబాబు మేనిఫెస్టో పై మాజీ ఎమ్మెల్యే రఘురామి రెడ్డి మాట్లాడుతూ సుపరిపాలన పేరుతో ఇంటింటికి తిరుగుతున్న టిడిపి వారి హామీలను ఎండగడుతూ వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు కూడా ప్రతి ఇల్లు తిరిగి టిడిపి మోసాలను ప్రజలకు వివరించాలని ఆదేశించారు. వైఎస్ఆర్సీపి అధికారంలో ఉన్నప్పుడు పేదలకు ఇంటి స్థలాలు, పదిలక్షల పక్కా గృహాలు, జగనన్న కాలనీలలో ఏర్పాటు చేయడం చేశాం. బాలికల పాఠశాల ఇప్పటివరకు 16 నెలలైన పూర్తి చేయలేదు, రైతు భరోసా ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా రైతులకు పడలేదు, కేంద్రంతో కలిపి 20,000 ఇస్తామన్నారు కేంద్రం ఇచ్చింది లేదు చంద్రబాబు ఇచ్చింది లేదు,చంద్రబాబు ఏ ఒక్కటైనా చేశాడా మేము చేసింది ధైర్యంగా చెప్పుకుంటున్నాం, రేపటి నుండి మా కార్యకర్తల ప్రతి గ్రామము ప్రతి వార్డు తిరిగి కార్యకర్తలకు తెలియజేస్తారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్, ఎంపీటీసీ, జడ్పిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనం 18 వేలు ఇవ్వాలి



**పోరుమామిళ్ల రూరల్, జూలై 14ప్రభాతవార్త:**

పోరుమామిళ్ల పంచాయతీని శుభ్ర పరచడంలో పెద్ద కొడుకుల ముందుండి పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇవ్వడంలో అధికారులు విఫలమయ్యారని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు పాత పద్ధతి ద్వారా టెండర్ల ద్వారా కొనసాగించి నెల నెల వేతనాలు ఇవ్వాలని పంచాయతీ కార్మికుల మండల సమావేశం నాగేష్ అధ్యక్షతన జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న తీరుకు నిరసనగా బద్వేల్ లో ఈ నెల 22న సిపిఐ 25వ జిల్లా మహాసభల్లో నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న తీర్పు ప్రజలకు తెలియజేసి, కార్మిక వ్యతిరేక విధానాలను నాశనం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన సమర శంఖారావం పూరించే విధంగా బద్వేల్ మహాసభలు జరగబోతున్నాయన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి ఓబులేష్ కి వినతి పత్రం అందించి మా సమస్యల పరిష్కారం కోసం ఉన్నతాధికారితో చర్చించి మా శ్రమ తగిన వేతనం ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల, అధ్యక్ష,కార్యద ర్శులు సఫా,పిరయ్య కేశవ, పంచాయతీ కార్మికులనాగేష్, బాలయ్య నాగరాజు, ప్రసాదు, శ్రీరాములు, ఓబుల మ్మ, నరేంద్ర, ఆంతోని, చిన్నయ్య, చిన్నక్క, మధు, దానం కార్మికులు పాల్గొన్నారు.

## వాహనదారులకు లైసెన్స్ తప్పనిసరి..

**ముద్దనూరు. జూలై 14. ప్రభాతవార్త:**

కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం మండల పరిధిలోని నల్లబల్లె గ్రామ సమీపంలో సిఐ దస్తగిరి చేపట్టిన వాహనాల తనిఖీని జమ్మలమడుగు డీఎస్పీ వెంకటేశ్వరరావు ఆకస్మికంగా పరిశీలించారు. అనంతరం అర్హత పత్రాలు లేని ద్విచక్ర వాహనాలకు జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా యువత బైక్ రేసింగ్, మద్యం సేవించి వాహనాలు నడిపిన, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



## రెవిన్యూ సమస్యల పరిష్కారానికి పెద్దపీట.

**తంబళ్లపల్లె జూలై 14 ప్రభాతవార్త ః**

తంబళ్లపల్లె మండలం లోని రైతుల రెవిన్యూ సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నట్లు తంబళ్లపల్లె తాసిల్దార్ శ్రీనివాసులు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత రీ సర్వేలో రైతుల భూములు తారుమారుతో పాటు పలు సమస్యల పరిష్కారానికి రైతులు కార్యాలయం చుట్టూ తిరగకుండా వెంటనే పరిష్కారానికి అధికారుల ను పురమాయిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా విద్యార్థుల సర్టిఫికెట్లు సకాలంలో పంపిణీ తో పాటు కక్షిదారులు సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఇండ్ల స్థలాలకు అర్హులైన లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్ సకాలంలో అందిస్తున్నట్టు చెప్పారు. ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలు దరఖాస్తు చేసుకుంటే వెంటనే స్థలం మంజూరుకు సహకరిస్తానన్నారు. అదేవిధంగా తంబళ్లపల్లెతో పాటు మండలంలో స్మశాన వాటికల ఏర్పాటు పై స్పందించిన ఆయన త్వరలో పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



## డెంగ్యూ పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలి





**గాలివీడు, జులై 14(ప్రభాతవార్త):**

డెంగ్యూ వ్యాధి సోకకుండా ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ శ్వేత పేర్కొన్నారు. సోమవారం మండలంలోని నూలివీడు పంచాయతీ కేంద్రంలో డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సాధారణంగా డెంగ్యూ వ్యాధి దోమల వల్ల వ్యాప్తి చెందుతుందని తెలిపారు. ఇంటి పరిసరాలలో నీటితొట్లలో గుంతలలో దోమ లార్వా వల్ల ఇవి వ్యాప్తి చెందుతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురికినీరు లేకుండా చూసుకోవాలని, నీటిని ఎక్కువ కాలం నిలువ ఉంచకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారులు జయరామయ్య, శ్రీనివాసులురెడ్డి, ఎంపీహెచ్ఓ అహమ్మద్, వైద్య సిబ్బంది కళావతి, అనార్కలి పాల్గొన్నారు.

## సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో మంత్రి



**మదనపల్లె, జులై 14 ప్రభాతవార్త :**

తంబళ్ళపల్లె నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు, ఇన్‌చార్జ్ జయచంద్రారెడ్డి పార్టీ శ్రేణులతో కలసి నియోజకవర్గంలోని బి.కొత్తకోట, ములకలచెరువు, మండలాల్లో పర్యటించి ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం సుపరిపాలన తొలిఅడుగు కారక్రమాన్ని ఇంటింటా నిర్వహించారు. బురకాయలకోట వద్ద అగ్నిమాపకకేంద్రానికి భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక ఏడాదికి ఉచితంగా మహిళలకు మూడు సిలిండర్లు, తల్లికివందనం పథకానికి అనూహ్యస్పందన లభించిందన్నారు. గ్రామంలో ఏ ఇంటికి వెళ్ళిన ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాల్‌మెంటు కార్పోరేషన్ ఛైర్మెన్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, కోఆర్డినేటర్ సీడ్ మల్లికార్జుననాయుడు, సివిల్‌సప్లై డైరెక్టర్ పర్వీన్‌తాజ్, గుత్తికొండ త్యాగరాజు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీ ఉపాధ్యాయ సంఘం ఏకగ్రీవం..



**సుండుపల్లె, జులై 14, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మండల ప్రజా పరిషత్ ఎలిమెంటరీ పాఠశాల నందు 14వ తేదీన జరిగిన ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఎలక్షన్ నందు నూతన కార్యవర్గము ఏకగ్రీవముగా ఎన్నికైనట్లు ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి రాష్ట్ర అధ్యక్షులు నరసింహులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం జరిపిన ఉపాధ్యాయ బదిలీలలో అనేకమంది ఉపాధ్యాయులకు ఐడీలు సరిగా లేక సమయం మనకు జీతాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున ఈ సమస్యను పరిష్కరించి జీతాల పడే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తామన్నారు. అనంతరం సుండుపల్లె నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది. మండల అధ్యక్షుడుగా రవీంద్రనాయుడు, ప్రధాన కార్యదర్శిగా నారాయణ నాయక్, కోశాధికారిగా చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా రామ్మోహన్, కార్యదర్శిగా మధుసూదన్ రావు, మహిళా కన్వీనర్ గా మునీశ్వరమ్మ, క్రీడా కన్వీనర్ గా సుధారాణి ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకొనబడిన మండల అధ్యక్షుడు రవీందర్ నాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలే ధ్యేయంగా పనిచేస్తానని తెలియజేశారు.

## మహిళలపై రెడ్ బుక్ రాజ్యాంగం అమలు

**పీలేరు జూలై 14 ప్రభాతవార్త :**

మహిళలపై రెడ్ బుక్ రాజ్యాంగం అమలు రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి హరి ఖండన మొన్న బీసీ మహిళ జడ్పీ చైర్ పర్సన్ హారికాను కూటమి ప్రభుత్వ నాయకులు నిర్బంధించి నీచమైన పదజాలాలతో దూషించినారు ఇది చాలా దారుణమైన విషయము మహిళలపై కూటమి ప్రభుత్వం దాడులు చేస్తూ ఆనందిస్తున్నది దీన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము.



## వివాదాస్పద భూమి సర్వే చేసిన అధికారులు

**రామసముద్రం జులై 14 ప్రభాతవార్త**

రామసముద్రం మండలంలోని ఊలపాడు గ్రామ పంచాయతీ లోని ఎతూరిపల్లె గ్రామ శివారులో వివాదస్పదంగా మారిన 269సర్వే నంబర్ భూమిని సోమవారం రెవిన్యూ అధికారులు ఎస్సై రమేష్ బాబు కానిస్టేబుల్ బాలాజీ స్పెషల్ బ్రాంచ్ గంగిరెడ్డి సహకారంతో సర్వే చేపట్టారు. రెవిన్యూ అధికారులు మాట్లాడుతూ 269సర్వే నెంబర్ లో హద్దులు గుర్తించేందుకు ప్రాథమికం గా సర్వే చేపట్టామని గుర్తించిన హద్దులను పై అధికారులకు సిఫార్స్ చేస్తామన్నారు. అయితే ఈ భూమిపై రెండు వర్గాల మధ్య వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. ఈ సర్వే లో రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది రెండు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# ఒంటిమిట్టలో పూర్తి స్థాయిలో అన్నప్రసాద వితరణకు చర్యలు

రాజంపేట,జూలై14 ప్రభాతవార్త

ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో భక్తులకు పూర్తి స్థాయిలో అన్నప్రసాద వితరణకు చర్యలు చేపట్టాలని టిటిడి ఈవో జె. శ్యామల రావు అధికారులను ఆదేశించారు. టిటిడి పరిపాలనా భవనంలోని కార్యానిర్వాహణాధికారి ఛాంబర్‌లో జేఈవో వి. వీరబ్రహ్మంతో కలిసి సోమవారం అధికారులతో ఈవో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, ఒంటిమిట్టలో ఏప్రిల్ 11వ తేదీన జరిగిన శ్రీకోదండరామ స్వామి కల్యాణోత్సవంలో ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు తిరుమల తరహాలో ఒంటిమిట్టలో భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేయాలని ఆదేశించిన నేపథ్యంలో ఒంటిమిట్టలో భక్తులకు పూర్తి స్థాయిలో అన్నప్రసాదాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఈవో ఆదేశించారు. ఆలయం వద్ద ప్రస్తుతం తాత్కాలికంగా జర్మన్ షెడ్స్ ఏర్పాటు చేసి ఆగష్టు మాసం నుండి అన్నప్రసాదాలు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసేందుకు ఇంజనీరింగ్, అన్నప్రసాదాల విభాగం అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. అన్నప్రసాదాల వితరణకు అవసరమైన మౌళిక సదుపాయాలు,



అదికారులతో సమావేశమైన టిటిడి ఈవో శ్యామలరావు

వంట సామాగ్రి, అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఏ అండ్ సీఏవో ఓ. బాలాజీ, సీఈ టివి సత్యనారాయణ, ఎస్.ఈలు జగదీశ్వర్ రెడ్డి, మనోహరం, అన్నప్రసాదం డిప్యూటీ ఈవో రాజేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పునరుద్ధరణ చర్యలు చేపడితే రైతుకు మంచి దిగుబడులు

లక్కిరెడ్డిపల్లె; జులై 14, ప్రభాతవార్త

ముదురు మామిడి తోటల్లో కాయ కోత అనంతరం పునరుద్ధరణ చర్యలు మామిడి రైతుకు మంచి దిగుబడులు వస్తాయని లక్కిరెడ్డిపల్లి ఉద్యాన శాఖ అధికారిని ఎస్ సింధూరి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని మద్దిరేవుల పంచాయితీ రెడ్డివారిపల్లి గ్రామంలో మామిడి రైతులను కలిసి మామిడి తోటలును పరిశీలించి కాయల కోత తర్వాత మామిడిలో ఆచరించాల్సిన యాజమాన్య పద్ధతులు గురించి ఉద్యాన అధికారి సింధూరి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంవత్సరంలో కేవలం ఒక్కసారి మాత్రమే పంటనిచ్చే మామిడిలో మంచి దిగుబడులు పొందాలంటే కాయలు కోసిన పుటి నుంచే తోటల్లో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఇందులో చెట్ల ఆకారం నిర్వహణ, తల మార్పిడి మరియు పునరుద్ధరణ చర్యలు ముఖ్యమైనవన్నారు. ముదురు తోటల్లో కొమ్మలు బాగా పెరిగి కలిసి పోవడం వల్ల సూర్యరష్మి సోకక చీడపీడల బెడద పెరిగి సస్యరక్షణ చర్యలు కష్టం కావడంతో పాటు దిగుబడులు నాణ్యత తగ్గుతాయన్నారు. కాయలు కోసిన తర్వాత 15 నుంచి 20 రోజు లు చెట్టుకు విశ్రాంతి ఇవ్వాలన్నారు. జూలై 15 నుండి ఆగస్టు 15 లోపల కత్తిరింపులు చేపట్టాలన్నారు. పొలంలో ఖాళీలు ఉన్నట్టయితే మూడు సంవత్సరాల వయస్సు మొక్కలు తెచ్చి ఖాళీలలో నాటి పెంచుకోవచ్చునన్నారు. ఎరువులను చెట్టు మొదలుకు నాలుగు నుండి ఐదు అడుగుల



దూరంలో చేసిన గాడిలో వేసి మట్టిలో నీరు కలిపి పారించాలన్నారు. జులై, ఆగస్టులో పచ్చి రొట్టె పైరైన జనుము, జీలుగా, పిల్లి పెసర, అలసంద, ఉలవలు లాంటి పంటలు వేసి పూత దశలో కలియదున్నాలన్నారు. జింక్ మరియు బోరాన్ ధాతువుల లోపాలు సాధారణంగా మామిడిలో కనిపిస్తాయనీ, ఈ సూక్ష్మధాతువుల లోపాలను నివారించడానికి ఐదు గ్రాముల జింక్ సల్ఫేట్ మరియు రెండు గ్రాముల బోరాన్ ను లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలనీ, లేదా ఫార్ములా 4 పొడిని లీటరు నీటికి ఐదు గ్రాముల చొప్పున కలిపి 20 రోజుల వ్యవధిలో రెండు మూడు సార్లు పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి వీహెచ్ఎ లావణ్య, గ్రామ రైతులు శ్రీనివాసులు, హరినాధ రెడ్డి, వేంకట సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలో మరెక్కడా లేని విధంగా పి4 కార్యక్రమం

పీలేరు జూలై 14 ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి ఆలోచన నుండి పుట్టిన పి4 కార్యక్రమం దీర్ఘకాలిక ఫలితాలు ఇవ్వబోతోందని, ప్రజా ప్రతినిధులు, సచివాలయం సిబ్బంది మరియు ప్రజలకు పూర్తి అవగాహనతో పి4 కార్యక్రమం విజయవంతం అవుతుందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. సోమవారం పీలేరు నియోజకవర్గం కలికిరిలో విజన్ స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమంలో భాగమైన పేదరికం లేని సమాజం పి4 కార్యక్రమంపై పీలేరు ఎమ్మెల్యే కిషోర్ కుమార్‌రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరిల ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది మరియు ప్రజలకు నియోజకవర్గస్థాయి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం పై ఉద్యోగులకు అవగాహన కల్పించడం సరిపోదని ప్రజా ప్రతినిధులకు మరియు ప్రజలకు దీనిపై పూర్తి అవగాహన కలిగి ఉన్నందుకే పూర్తి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు మరియు ప్రజల సమన్వయంతో ప్రజల యొక్క అవసరాలను గుర్తించి తగిన మార్గదర్శలతో మ్యాప్ చేయవచ్చన్నారు. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా 66,024 బంగారు కుటుంబాలను గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా గుర్తించామన్నారు. 2029 కల్లా పేదరికం లేని స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించడమే లక్ష్యంగా అధికారులు మరియు సిబ్బంది పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్గదర్శకులు బంగారు కుటుంబాలతో లింక్ చేసి బంగారు కుటుంబాలను మార్గదర్శి చేయూత అందిస్తే ఇంకా వారి అభ్యున్నతికి పాటుపడేలా చేయాలన్నారు. ఈ సందర్భంగా పీలేరు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గం అభివృద్ధి కోసం మార్గదర్శకులు ముందుకు రావాలన్నారు. జిల్లా కలె



మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

క్టర్ శ్రీధర్ వివరించినట్లుగా ప్రజా ప్రతినిధులు సచివాలయ ఉద్యోగులు మరియు బంగారు కుటుంబాల సమన్వయంతో ఆశయం నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమం ప్రపంచంలోనే వినూత్నమైనది దీర్ఘకాలంలో దీని ఫలితాలు ఎన్నో చూడబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న ఎన్నారైలు కాంట్రాక్టర్లు పారిశ్రామికవేత్తలు తదితరులను మార్గదర్శకులుగా తీసుకుని అట్టడుగున ఉన్న 20 శాతం మంది బంగారు కుటుంబాలతో లింక్ చేయబోతున్నామని పేర్కొన్నారు. బంగారు కుటుంబాలకు అవసరానికి తగినట్లుగా మార్గదర్శులను ఎంపిక చేసుకుని లింక్ చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో పీలేరు నియోజకవర్గం ప్రత్యేక అధికారి మరియు పిడిఐసిడిఎస్ సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు మరియు సిబ్బంది, పీలేరు నియోజకవర్గం ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# శక్తి యాప్“ తో మహిళలు, ఆడపిల్లలు సురక్షితం

పీలేరు జూలై 14 ప్రభాతవార్త :

శక్తి యాప్ వినియోగంతో మహిళలు, ఆడపిల్లలకు రక్షణ లభిస్తుందని పోలీసులు తెలిపారు. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, అదనపు ఎస్పీ వెంకటాద్రి ఆదేశాల మేరకు సోమవారం పీలేరు పట్టణంలోని సిఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో పోలీసు శాఖ మహిళలు, ఆడపిల్లల రక్షణ కోసం అందుబాటులోకి తీసుకువచ్చిన"శక్తి యాప్ గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ"శక్తి యాప్‌ను ప్రతి ఒక్కరూ తమ ఫోన్లో డౌన్‌లోడ్ చేసుకుని, అత్యవసర పరిస్థితుల్లో సాయం కోసం అందులోని"ఎస్ఓఎస్ ఆప్షన్‌పై నొక్కిన వెంటనే ఘటనాస్థలానికి పోలీసులు చేరుకుంటారని అన్నారు. ఒంటరిగా ప్రయాణం చేసే సమయంలో"శక్తి యాప్‌లోని"సేఫ్ ట్రావెల్ ఆప్షన్ ఎంచుకుంటే చాలు, ధీమాగా, ధైర్యంగా, సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవచ్చని హెడ్ కానిస్టేబుల్ దశరథ్ అన్నారు. ప్రస్తుతం మహిళలు, చిన్నారుల భద్రత, రక్షణ కోసం పోలీసు శాఖ ఈ"శక్తి యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిందని, ఫోన్ ఊపినా పోలీసులు వస్తారని, అత్యవసర పరిస్థితులు, ఆపదలో చిక్కుకున్న మహిళలు ఈ యాప్ ద్వారా పోలీసుల సహాయం, సేవలను వినియోగించుకోవాలని తెలియజేశారు. యాప్ ఓపెన్ చేసి అందులోని ఎస్ఓఎస్ ఆప్షన్‌పై నొక్కిన వెంటనే 10 సెకన్ల నిడివిగల వీడియో, ఆడియో ఆటోమేటిక్‌గా రికార్డై ఘటనా స్థలం లొకేషన్‌తో సహా పోలీసు కంట్రోల్ రూమ్‌కు వెళుతుందని, దీంతో బాధితురాలు ఎలాంటి పరిస్థితుల్లో ఉందో పోలీసులకు అర్థమవుతుందని. ఆ వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి రక్షిస్తారని కానిస్టేబుల్ సుధాకర్ చెప్పారు. యాప్ సెట్టింగ్స్‌లోని"హ్యాండ్ గెస్చర్ అనే ఆప్షన్ ఆన్ చేసి పెట్టుకుంటే, ఎస్ఓఎస్ బటన్ నొక్కలేని పరిస్థితుల్లో ఉన్నా సరే, ఫోన్ అటూఇటూ గట్టిగా ఊపినా పోలీసు కంట్రోల్ రూమ్‌కు సమాచారం చేరుతుందని కానిస్టేబుల్ సుధాకర్ అన్నారు. మహిళా పోలీస్ శోభారాణి



పీలేరులో విద్యార్థులకు శక్తి యాప్ ఉపయోగాలు వివరిస్తున్న పోలీసులు

మాట్లాడుతూ మహిళలు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ఒంటరిగా ప్రయాణించే సందర్భాల్లో యాప్‌లోని"సేఫ్ ట్రావెల్ ఆప్షన్‌ను ఎంపిక చేసుకోవాలని. అందులో"న్యూ ట్రాక్ రిక్వెస్ట్‌లోకి వెళ్లి బయల్దేరిన ప్రాంతం, గమ్యస్థానం వివరాలు, వెళ్తున్న వాహనం నెంబరు వంటి వివరాలు కూడా తదితరాలు ఎంటర్ చేయాలి. వాహనాన్ని, అది వెళ్లే మార్గాన్ని పోలీసు కంట్రోల్ రూం నుంచి గమనించి, వాహనం నిర్దేశిత మార్గంలో కాకుండా వేరే మార్గంలో వెళ్తుంటే, వెంటనే స్థానిక పోలీసులను అప్రమత్తం చేసి, ఆమెను కాపాడతారని తెలియజేశారు. గృహహింస, కుటుంబ తగాదాలు ఇతరత్రా అంశాలపై ఫ్యామిలీ కౌన్సెలింగ్ తీసుకునేందుకు కూడా ఈ యాప్ ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. ఈ సందర్భంగా కళాశాలలోని విద్యార్థులకు వారి సెల్ ఫోన్లలో ఈ యాప్ ను ఇన్స్టాల్ చేయించారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లావణ్య, అధ్యాపకులు రాధాకృష్ణ, నరసింహులు, చంద్రశేఖర్, సంతోష్, జానకి, అజిత, రషీద, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీటీ కళాశాల పూర్వ వైభవానికి కృషి : ఎమ్మెల్యే

మదనపల్లెక్రైమ్, జూలై 14 ప్రభాతవార్త.

చరిత్ర కలిగిన మదనపల్లె బీటీ కళాశాల పూర్వ వైభవానికి కృషి చేయడానికి అందరూ కలిసి రావాలని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ భాష పిలుపునిచ్చారు. సోమవారం మదనపల్లె బిటి కళాశాల పూర్వ విద్యార్థులతో పాటు మదనపల్లె పుర ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 150 సంవత్సరాలు చరిత్ర కలిగిన మదనపల్లి బిటి కళాశాలలో ఎంతోమంది విద్యార్థులు విద్యాభ్యాసం చేసి ఉన్నత పదవులు అలంకరించారనన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు, రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, విదేశాల్లో స్థిరపడిన వారు ఉన్నారన్నారు. మనదేశ జాతీయగీతం జనగణమన ఇక్కడే పుట్టిందని, విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ మన బీటి కళాశాలలోనే జాతీయగీతాన్ని అనువాదం చేసి ఆలపించి దేశానికి అంకితం చేసారన్నారు. అయితే ప్రస్తుతం బీటి కళాశాల పరిస్థితి దయనీయంగా మారిందనన్నారు. బిటి కళాశాలకు పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరు తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. మరి ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను కళాశాల విద్య కొరకు బీటీ కళాశాలలో చేరేలా వారికి ప్రోత్సాహం ఇవ్వాలన్నారు. ఇందుకుగాను కళాశాలలో అన్ని వసతులతో కూడిన విద్యను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పునీత్, ఉత్తన్న, ఆకుల కిరణ్ కుమార్, శ్రీచందు తదితరులు మాట్లాడుతూ కళాశాలలో సర్టిఫైడ్ అధ్యాపకులు లేకపోవడం, అన్ని రకాల కోర్సులు కుదించి వేయడం, తరగతులు సక్రమంగా జరగకపోవడం వల్ల అడ్మిషన్లు కొరవడ్డాయన్నారు. ముఖ్యంగా ఇక్కడ చదువుకున్న విద్యార్థుల ఉత్తీర్ణత శాతం బాగా తగ్గిపోవడంతో తల్లిదండ్రులు తమ బిడ్డలను ఇక్కడ చేర్పించేందుకు వెనకడుగు వేస్తున్నారని, ముందుగా వీటన్నిటిని అధిగమించాలని తెలిపారు. ముఖ్యంగా రాజకీయ నాయకుల జోక్యం తగ్గించాలని, ధర్నాలు, రాస్తారోకోలు లాంటివి లేకుండా ఉన్నత విద్యా ప్రమాణాలపై దృష్టి సారించి అన్ని కోర్సులను ఇక్కడే ఏర్పాటు చేయాలని సూచించారు. వీటన్నిటిపై ఎమ్మెల్యే స్పందిస్తూ కళాశాల లో ఇకనుంచి అన్ని కోర్సులు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని, కళాశాల అభ్యున్నతికి చైర్మన్ కమిటీ ఏర్పాటు చేసి తగిన సలహాలు సూచనల ఆధారంగా కళాశాల ను ముందుకు నడిపించి పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కరస్పాండెంట్ వైఎస్ మునిరత్నం, విజయభారతి విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్ సేతు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# తాళ్లపాక శ్రీ చెన్నకేశవ స్వామి, శ్రీ సిద్దేశ్వరస్వామి వసంతోత్సవం



( అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

తాళ్లపాకలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ చెన్నకేశవ స్వామి, శ్రీ సిద్దేశ్వర స్వామి వార్ల వసంతోత్సవ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు పాల్గొన్నారు. ఆధ్యాత్మిక వాతావరణంలో ఈ వసంతోత్సవ కార్యక్రమాన్ని కనుల పండుగగా వేద పండితులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రమేష్ నాయుడు మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రియ భక్తులు శ్రీమాన్ అన్నమాచార్యులు సేవించిన తాళ్లపాక ఆలయాల గ్రామోత్సవ వేడుకల్లో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేటకు చెందిన ఆడిటర్ ఎస్. ఎస్.పంత్, పట్టుపోగుల ఆదినారాయణ, స్థానిక గ్రామస్థులు పాల్గొన్నారు. స్థానిక భక్తులు స్వామివార్లకు టెంకాయలు, హారతులు మాడవీధుల్లో ఇచ్చినారు. వసంతపు నీళ్లు ఒకరికొకరు చల్లుకున్నారు.

# వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న...



సుండుపల్లె, జూలై 14, ప్రభాతవార్త :

మండల పరిధిలోని ఆరోగ్య పురంలో వెలిసిన ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారికి పట్టు వస్త్రాలు పూల అలంకరణ తర్వాత నైవేద్యం సమర్పించిన ముడుంపాడు గ్రామం మాజీ సర్పంచ్ డాక్టర్ జనార్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో నాయిని వసంతమ్మ, రెడ్డి కాంతమ్మ, సుగుణమ్మ, ప్రమేనమ్మ ప్రమీలమ్మ మరియు వారి కుటుంబ సభ్యులందరూ కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. అందరికీ తీర్థప్రసాదాలు ఇవ్వడం జరిగినది.

# మంత్రిని కలిసిన రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు



మంత్రితో చినబాబు

మదనపల్లె, జులై 14 ప్రభాతవార్త :

రాష్ట్ర ఆర్అండ్‌బిశాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డిని రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి సన్మానించారు. సోమవారం తంబళ్ళపల్లె నియోజకవర్గంలో చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో బాగంగా మంత్రి చేపట్టిన కార్యక్రమాల్లో శ్రీరామ్ చినబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి చేపట్టిన పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు. తంబళ్ళపల్లె నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అనేక కార్యక్రమాలు జరిగాయని వెల్లడించారు. అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందాయన్నారు. రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షుని వెంట పార్లమెంటరీ జనరల్ సెక్రటరీ ద్వారస్వామినాయుడు, టిడిపి నాయకులు మార్పూరి వరుణ్, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు నాదేండ్ల అరుణ్, శ్రీనాథ్, శశి పాల్గొన్నారు.

# మంత్రిని గజమాలతో సత్కరించిన యువత



గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

కురబలకోట, జులై 14 ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి భారి గజమాలతో మండల తెలుగుయువత అధ్యక్షులు శెట్టి సీతారామ్‌బాబు అంగళ్ళు బస్టాండులో సత్కరించారు. సోమవారం కురబలకోట మండల పర్యటనలో భాగంగా అంగళ్ళులో రూ.80లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ, రైతు సేవాకేంద్రం, వెల్‌నెస్‌సెంటర్‌ను తంబళ్ళపల్లె టిడిపి ఇన్‌చార్జ్ దాసరపల్లె జయచంద్రారెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ సీడ్ మల్లికార్జుననాయుడు, అన్నమయ్య జిల్లా పార్టీ అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. గౌనివారిపల్లె వద్ద ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి దూప, దీప నైవైద్యాలకు నిధులు మంజూరు చేయాలని, మల్లయ్యకొండలో వెలసిన మల్లేశ్వరస్వామి మార్గంలో బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని మండల తెలుగుయువత అధ్యక్షులు శెట్టి సీతారామ్‌బాబులు మంత్రికి అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ కాకర్ల క్రిష్ణమూర్తి, టిడిపి నాయకులు పూసా మోహన్‌రెడ్డి, అయూబ్‌బాషా, శ్రీనాథ్‌రెడ్డి, కన్వీనర్ వైజి.సురేంద్ర, వైజి.రమణ, రాఘవరెడ్డి, తిమ్మరాయుడు, ఎల్లారెడ్డి, శివనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిభిరాన్ని విజయవంతం చేయండి

ప్రొద్దుటూరు అర్బన్, జులై 14, ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించే రక్తదాన శిభిరంలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ప్రొద్దుటూరు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పిలుపునిచ్చారు. సోమవారం వారు ప్రెస్ క్లబ్ లో ఈ విషయమై ప్రచార పత్రాలను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీ బుధవారం స్థానిక శివాలయం సర్కిల్ నందు ద్వితీయ వార్షికోత్సవం రక్తదాన శిభిరం నిర్వహిస్తున్నామని, పట్టణంలో రక్తం కొరత వుండకూడదనేది తమ ఉద్దేశ్యం అని వివరించారు. 18 సంవత్సరాలు పూర్తయ్యి ఆరోగ్యంగా వున్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



# మైనర్ డ్రైవింగ్, డ్రైవింగ్ లైసెన్స్, రికార్డు లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్



కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న డీఎస్పీ పూతి భావన

ప్రొద్దుటూరు క్రైమ్, జులై 14, ప్రభాతవార్త :

కడప జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు సోమవారం ప్రొద్దుటూర్ సబ్ డివిజన్ పరిధిలో సైలెన్సర్ లేని ద్విచక్ర వాహనాలు, మైనర్ డ్రైవింగ్, డ్రైవింగ్ లైసెన్స్ లేని, ఎటువంటి రికార్డులు లేని ద్విచక్ర వాహనాల గురించి అన్నీ పోలీస్ స్టేషన్ ల పరిధి లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని డీఎస్పీ పూతి భావన తెలిపారు. మొత్తం 45 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. పట్టు బడిన వాటిలో మైనర్ డ్రైవింగ్, సైలెన్సర్ లేని వాహనాలు మరియు డ్రైవింగ్ లైసెన్స్ లేని వాహనాలకు ఫైన్ విధించి, రికార్డులు లేని వాహనాలను తదుపరి చర్య నిమిత్తం ప్రొద్దుటూరు ఆర్టీఓకి పంపడమైనదని వివరించారు. వాహనాలు నడిపిన బాలుర తల్లి దండ్రులు మరియు సైలెన్సర్ తీసేసి వాహనాలు నడిపిన వారికి ప్రొద్దుటూరు డీఎస్పీ ప్రొద్దుటూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద కౌన్సిలింగ్ నిర్వహించారు. చిన్నపిల్లల చేతికి వాహనాలు ఇవ్వడం, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం అత్యంత ప్రమాద కరమని, ఎట్టి పరిస్థితిలో మైనర్ పిల్లల చేతికి ద్విచక్ర వాహనాలు ఇవ్వవద్దని తల్లి దండ్రులకు సూచించారు.

# ఐటిఐలో సీట్ల భర్తీకి దరఖాస్తుల కోసం గడువు పొడగింపు

పీలేరు జూలై 14 ప్రభాతవార్త :

ప్రభుత్వ ఐటిఐలో సీట్ల భర్తీకి రెండవ విడత దరఖాస్తులకు గడువు పొడిగించినట్లు పీలేరు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ కె. బాల మురళీ ప్రసాద్ సోమవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ప్రభుత్వ ఐటిఐలో ప్రవేశం కోరే విద్యార్థులు ఈనెల 20వ తేదీ సాయంత్రంలోపు ఆన్లైన్ ద్వారా ఐటిఐ.ఏపీ.జిఓవి.ఇన్ అనే పోర్టల్ లో దరఖాస్తుచేసుకోవాలని తెలియజేసారు. దరఖాస్తు చేసుకున్న వారు 22వ తేదీ లోగా ఒరిజినల్ సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ చేయించుకుని, 23వ తేదీ ఉదయం 10 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్స్, రెండు ఫోటోలు, వెరిఫికేషన్ పామ్ లతో ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ, పీలేరులో హాజరు కావాలని పత్రికా ముఖంగా తెలియపరిచారు. 10వ తరగతి ఫెయిల్ అయిన వారు కూడా వెల్డర్ కోర్సుకు అర్హులని సూచించారు.

# జూలై నెలలో కేసీ కాలువకు నీరు విడుదల చేయడం రైతులకు మంచి శుభపరిణామం

ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



రాజుపాళెం, జూలై 14, ప్రభాతవార్త:

గతంతో పోల్చి చూస్తే ముందస్తుగా జూలై మాసంలో నీరును విడుదల చేయడం ఓ చరిత్ర అని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. సోమవారం నాడు రాజోలి ఆనకట్ట వద్ద చాపాడు కాలువకు నీరును ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మెన్ గురివిరెడ్డి, కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మెన్ రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ రాఘవరెడ్డి, మాజీ ఎంపీపీ రాఘవరెడ్డి, మాజీ జడ్పీటీసీ మహేశ్వర్ రెడ్డిలు పూజలు నిర్వహించి నీటిని విడుదల చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ దీంతో రైతాంగం ఖరీఫ్ సీజన్‌లో పంటలు ముందస్తు సాగు చేసుకొని మంచి లాభాలు గడించవచ్చని తెలిపారు. రాజోలి రిజర్వాయర్ కొన్ని అనివార్య కారణాల వల్ల ఆలస్యం అవుతుందని అది పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనకు హామి ఇచ్చినట్లు తెలిపారు. కుందూ నదిపైన అలగనూరు రిజర్వాయర్ పనులు చివరి దశకు చేరుకున్నాయని ఇంకా 35కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే పూర్తవుతుందని తెలిపారు. దీంతో కేసీ ఆయకట్టు కింద రైతులు ఇరుగారు పంటలను సాగు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఇది కూటమి ప్రభుత్వం విజయం అని అభివర్ణించారు. కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మెన్ డి.రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ చాపాడు కాలువ కింద ఉన్న 18వేల ఎకరాలకు చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తామని ముందస్తు సాగుకు నేడు విడుదల చేయు నీరు రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కాలువ కట్టల పటిష్టలకు పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఇదంతా మన ఎమ్మెల్యేలు వరదరాజుల రెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాలతో నేడు విజయవంతంగా ముందస్తు నీరు విడుదల చేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. మాజీ ఎంపీపీ రాఘవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఉన్న కేసీ కాలువ ఆయకట్టు రైతులకు ముందస్తు నీరు విడుదల చేయడం కూటమి ప్రభుత్వం విజయంగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ బాల చంద్రారెడ్డి, డీఈ పుల్లయ్య, ఏఈ ఆశాజ్యోతి, గురమోహన్ రెడ్డి మరియు మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను వెంటనే పరిష్కరించాలి

దువ్వూరు, జూలై 14, ప్రభాతవార్త:

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే సమస్యలను వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించాలని తహసీల్దార్ సంజీవరెడ్డి, ఎంపీడీఓ రామకృష్ణులు అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులందరూ కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ప్రజల నుండి వివిధ వినతిపత్రాలను స్వీకరించారు. ఎక్కువగా రీ సర్వే జరిగిన గ్రామాల్లో తమ భూముల కొలతలు తక్కువగా ఉన్నాయని హద్దులు మారిపోయాయని ఫిర్యాదులు వచ్చాయి. వాటిని సంబంధిత అధికారులకు పంపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈలు సుబ్రమణ్యం, శివకుమార్, ఈఓపిఆర్డి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# వరకట్నం వేదింపులపై కేసు నమోదు..

సుండుపల్లె, జూలై 14, ప్రభాతవార్త:

వరకట్నం వేధింపులపై కేసు నమోదు చేసినట్లు సోమవారం ఎస్ఐ ముత్యాల శ్రీనివాసులు తెలిపారు. పోలీసుల కథనం మేరకు.. రాయచోటి లోని కొత్తపల్లె బాలాజీ నగర్ కు చెందిన సయ్యద్ అజమత్ కు మరియు రాయవరంకు చెందిన ఓ మహిళకు ఐదు సంవత్సరాల క్రితం వివాహమైంది. అదనపు కట్నం తీసుకురావాలని తన భర్త మరికొందరు వేధిస్తున్నారని రాయవరంకు చెందిన జనత్ ఉన్నిసా ఫిర్యాదు మేరకు రాయచోటికి చెందిన సయ్యద్ అజ్మత్ తోపాటు మరో ఇద్దరిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు వారు తెలిపారు.